# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక








సంచిక :182 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ సోమవారం 05-8 -2024 వెల : .రూ. 5.00




## బడ్జెట్‌కు వ్యతిరేకంగా 8న ఆందోళన

- దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపు

04,ఆగస్టు (చైతన్యగళం) న్యూఢిల్లీ
ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆగస్టు 8న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని దళిత హక్కుల కోసం సమన్వయ కమిటీ పిలుపు ఇచ్చింది. ఈ మేరకు ఆదివారం దళిత హక్కుల కోసం సమన్వయ కమిటీ నేతలు మల్లేపల్లి లక్ష్మయ్య, ఎంపి రాధాకృష్ణన్, బి వెంకట్, వివిఎస్ నిర్మల్, దిరేంద్ర ఝూ, రామచంద్ర డోమ్, పల్లికల్, ఎన్ సాయి బాలాజీ, గుల్జార్ సింగ్ గోరియా, విక్రమ్ సింగ్, కమెల్ సింగ్, బీనా సంయుక్తంగ ప్రకటన విడుదల చేశారు. దళితులను ఈ బడ్జెట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ (ఎస్‌సిఎస్‌పి)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు -మిగతా 2 లో

# రాతపూర్వకంగా నివేదిక ఇవ్వండి

- అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలి
- ప్రతి మూడు నెలలకు ప్రజావాణిపై ప్రణాళిక శాఖ సమీక్ష
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



04,ఆగస్టు (చైతన్యగళం) హైదరాబాద్
ప్రజావాణి ద్వారా పరిష్కరించడానికి అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాల్లో ఏవైనా మార్పులు చేయాలని అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా -మిగతా 2 లో

## అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి..



న్యూయార్క్ విమానాశ్రయంలో తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం


2



## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

- ప్రభుత్వం విశ్వవిద్యాలయం పేరు మార్పు ఆలోచన విరమించుకోవాలి.
- ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్

04,ఆగస్టు (చైతన్యగళం)హైదరాబాద్
అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పిన విధంగా, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం ఎంత మాత్రం సబబు కాదు అని ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ అన్నారు. పార్టీ జాతీయ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు చేసిన సేవలు చిరస్మరణీయమే, కానీ పొట్టి శ్రీరాములు గారి పేరు తొలగించి వారి పేరు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదు అని అన్నారు. తెలుగు ప్రజల కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిది అని,ఇతర ప్రభుత్వ సంస్థలకు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని, ప్రభుత్వం వెంటనే తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్పు ఆలోచన విరమించుకోవాలని శ్రీనివాస్ కోరారు.
-మిగతా 2 లో



## ఉత్తర కొరియాకు రష్యా ఆపన్న హస్తం

అవసరమైన సాయమందిస్తామన్న పుతిన్

మాస్కో :
భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతున్న ఉత్తర కొరియాకు మద్దతునందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హామీనిచ్చారు. గత నెల 27న రికార్డు స్థాయిలో వర్షపాతం కురిసిందని, ఫలితంగా లెక్కలేనంత మంది మరణించారని -మిగతా 2 లో

# కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటమే కానీ అభివృద్ధి చేయలే..



- ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనుల జాప్యంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం
- వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు
- అందులో 135 మేమే గెలుస్తాం
- ముఖ్యమంత్రి మళ్ళీ రేవంత్ రెడ్డే..
- ఎలివేటెడ్ కారిడార్ పనుల పరిశీలన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి

04,ఆగస్టు (చైతన్యగళం)–బోడుప్పల్
ఆరేండ్ల నుంచి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో తీవ్రమైన జాప్యం జరుగుతుందని, వరంగల్, నల్లగొండ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. గత పాలకుల అలసత్వం కారణంగానే ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ పనులను స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ తానై నడిపిన మాజీ మంత్రి -మిగతా 2 లో



## నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్

కీలక అంశాలపై సిఎం సమీక్ష

04,ఆగస్టు (చైతన్యగళం)–అమరావతి
26 జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయం ఐదో బ్లాక్ మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాలులో ఉదయం పది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకుపలు కీలక అంశాలపై సమీక్షించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ కుంభకోణాల గురించి పెద్దయెత్తున వినతులు అందుతున్న
-మిగతా 2 లో

# ‘స్వచ్ఛదనం..పచ్చదనం’లో పాల్గొనాలి

- ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు చేయాలి
- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- హుస్నాబాద్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



04,ఆగస్టు (చైతన్యగళం)–హుస్నాబాద్,
ప్రభుత్వం చేపట్టిన ‘స్వచ్ఛదనం–పచ్చదనం’కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సం స్థల ప్రతినిధులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నా యకులతో కలిసి స్నేహితుల దినోత్సవంలో పాల్గొన్న అనంతరం పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ..ఈనెల 5 -మిగతా 2 లో

# బడ్జెట్‌కు వ్యతిరేకంగా 8న ఆందోళన

(మొదటి తరువాయి)

కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నీతి అయోగ్ సిఫార్సులు, దళిత జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపులు బడ్జెట్‌లో దాదాపు 16.2 శాతం ఉండాలని, కానీ 11 శాతం దాటలేదని తెలిపారు. అలాగే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు.

# అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి..

## – న్యూయార్క్ విమానాశ్రయంలో
## – తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం

న్యూయార్క్ : తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది. న్యూయార్క్ ఎయిర్ పోర్టులో సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలు కప్పుతూ స్వాగతం పలికారు. అయితే.. అమెరికాతో పాటు దక్షిణ కొరియాలోనూ రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.

# ఉత్తర కొరియాకు రష్యా ఆపన్న హస్తం

(మొదటి తరువాయి)



ప్యాంగాంగ్ ఈ వారం ప్రకటించింది. చైనాకు సమీపాన గల ఉత్తర సరిహద్దు ప్రాంతంలో సంభవించిన వరదలతో ఇళ్ళు, పొలాలు నీటమునిగాయి.. వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం పట్ల పుతిన్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. అవసరమైన సాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఉత్తర కొరియాకు తక్షణమే మానవతా సాయం అందుతుందని పుతిన్ ప్రకటించారు. దానిపై కిమ్ స్పందిస్తూ, నిజమైన మిత్రుని పట్ల ప్రత్యేక భావోద్వేగతను ప్రకటించారు. ఆపన్న హస్తం అందించినందుకు పుతిన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఇప్పటికే అమల్లో వున్న పథకాలు, ప్రణాళికలు పని చేస్తున్నాయని చెప్పారు. సమీప భవిష్యత్తుల్లో సాయం గనక అవసరమైతే తప్పనిసరిగా మాస్కోలోని విశ్వసనీయమైన మిత్రులనే అడుగుతానని చెప్పారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి



(మొదటి తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సోదరులు సోమవారం నాడు మండల స్థాయిలో తహశీల్దార్ కు , డివిజన్ స్థాయిలో ఆర్డీవోలకు, జిల్లా స్థాయిలో కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపనిచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆర్యవైశ్య సంఘాలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని బోనాల శ్రీనివాస్ తెలిపారు.

# రాతపూర్వకంగా నివేదిక ఇవ్వండి

(మొదటి తరువాయి)

ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల ఆరా తీశారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులు భట్టికి వివరించారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉందనే అంశంపై ఆరా తీశారు. ఫిర్యాదుకు సంబంధించి మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామనీ, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరొక ఎస్ఎంఎస్ మొబైల్‌కు పంపిస్తామని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు ఆమె వెల్లడించారు. దీంతో డీప్యూటీ సీఎం రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందనీ, త్వరలో నిర్ణయం తీసుకుని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేర్వేరుగా, గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరుగుతుందనీ త్వరలోనే నిర్ణయం నిర్ణయం వెలువడుతుందని చెప్పారు. కొత్త పెన్షన్లను త్వరలో మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తే ప్రయోజనం లేదనీ, వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందనీ, దానికోసం అవసరమైతే ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ డెస్కులను బలోపేతం చేస్తే సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన ఫిర్యాదులు తగ్గిపోతాయని అధికారులకు సూచించారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. బీహార్‌తో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పద్ధతులు ఆవలంభిస్తున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు విజయవంతంగా పూర్తి చేసిన కొన్ని కేసుల గురించి సమావేశంలో దివ్య దేవరాజన్ వివరించారు.

తన వ్యవసాయ భూమిలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయాన్ని మహబూబ్‌నగర్‌కు చెందిన రైతు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్థానిక విద్యుత్ అధికారులు రెండు రోజుల్లోనే పరిష్కరించడం.. దానికి ఆ రైతు ఆనందంగా స్పందిస్తూ అధికారులను అభినందిస్తూ లేఖ రాసిన విషయాన్ని సమావేశంలో వివరించారు. ప్రజావాణి విభాగంలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలనీ, మౌలిక సదుపాయాలు కల్పించాలని నోడల్ అధికారి కోరగా డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటమే

## కానీ అభివృద్ధి చేయలే..

(మొదటి తరువాయి)

కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటం, సెల్ఫీలు తీసుకోవడం తప్ప.. ఏనాడూ హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి సాధించలేదని విమర్శించారు. గతంలో ఈ ప్రాంత ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఎలివేటర్ కారిడార్ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అనేక సార్లు పార్లమెంటులో ప్రశ్నించారని గుర్తుచేశారు. ఈ మధ్య కాలంలో స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఫ్లై ఓవర్ సమస్యను వివరించామని తెలిపారు. నూతన టెండర్లతో పనులు చేసేందుకు అవకాశం ఇచ్చారని, అయితే వ్యయం రూ.200 నుంచి రూ.300 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మరో పది రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో 175 అసెంబ్లీ స్థానాలు అవుతాయని, అందులో 135 స్థానాలను మళ్లీ కాంగ్రెస్ కైవసం చేసుకొని అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డే మళ్ళీ సీఎం అవుతారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని



నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే రూ.31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్.. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు కనీసం అసెంబ్లీకి రాలేదని, ఇదేనా కేసీఆర్ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు సభను పక్కదారి పట్టించాయని అన్నారు. త్వరలోనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజరు యాదవ్, ఫీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఐఏఎస్ అధికారి హరిచందన తదితరులు పాల్గొన్నారు

# 'స్వచ్ఛదనం..పచ్చదనం'లో పాల్గొనాలి




(మొదటి తరువాయి)

నుం చి 9 వరకు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరా రు. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో చెత్తాచెదా రం, పిచ్చిమొక్కలు, గడ్డిని తొలిగించి పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా రోజూవారీ కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు. ప్రభు త్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలల ఆవరణలో విధిగా నిత్యం పారిశు ధ్య పనులు చేపట్టాలని సం బంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించా రు. అందరి భాగస్వామ్యంతో వన మహోత్సవంలో భాగంగా ఖాళీ ప్రదేశాల్లో మొక్క లు నాటాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వల్లపు రాజు, చిత్తారి పద్మ, పున్న సది, ముత్యాల సంజీవరెడ్డి, కైలునాయక్ పాల్గొన్నారు.

# నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్



(మొదటి తరువాయి)

నేపథ్యంలో లెక్కలు తేల్చి బాధ్యులకు న్యాయం చేసేందుకు వీలుగా జిల్లాల వారీ ప్రత్యేక అధికారులను నియమించే అంశంపై సమీక్షలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. శాంతి భద్రతలు, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులు, భూముల లభ్యత గురించి నివేదికలు కోరనునుట్లు సమాచారం. కీలకమైన ఈ సమావేశానికి సంబంధించి ప్రభుత్వం ఆదివారం షెడ్యూల్ వెల్లడించింది. సోమవారం ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. రెవెన్యూశాఖ మంత్రి అనగానిసత్య ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలెక్టర్లనుద్దేశించి మాట్లాడతారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూలో తీసుకురానున్న మార్పులు, చట్టాల సవరణ, భూముల రీ సర్వే, భూ ఆక్రమణలు తదితర అంశాలపై ప్రసంగించనున్నారు. అనంతరం వివిధ శాఖలపై సమీక్షలు చేయనున్నారు. అధికారులు పలు అంశాలపై ప్రెజెంటేషన్లు ఇవ్వనున్నారు. లా అండ్ ఆర్డర్‌పై డిజిపి ద్వారకా తిరుమలరావు మాట్లాడనున్నారు. చివర్లో సిఎం చంద్రబాబు ముగింపు ప్రసంగం ఉంటుంది. ఓట్ ఆఫ్ థ్యాంక్స్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ప్రసంగంతో కాన్ఫరెన్స్ ముగియనుంది.

# బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు

**ఎల్బీనగర్ 4, ఆగస్ట్ (చైతన్య గళం):**
నాగోల్ లోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో మరియు పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగ సందర్భంగా TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మరియు IVF ప్రధమ మహిళ ఉప్పల స్వప్న పాల్గొని వోడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ. భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం



పోస్తారు. దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగించి జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తారు అని ఆయన అన్నారు.వేటపోతు మెడలో వేప మండలు కట్టి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు. ఇలా బోనాల సమర్పణ వల్ల దేవతలు శాంతించి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతారని భక్తుల విశ్వాసం. ఈ పండుగ రోజున స్త్రీలు పట్టుచీరలు, నగలు ధరిస్తారు. పూనకం పట్టిన కొందరు స్త్రీలు తలపై కుండని (బోనం) మోస్తూ డప్పుతో లయబద్ధమైన మోతలకు అనుగుణంగా దేవిని స్మరిస్తూ నర్తిస్తారు. బోనాలను మోసుకెళ్తున్న మహిళలను దేవీ అమ్మవారు ఆవహిస్తారని విశ్వాసము. మహంకాళి అంశ రౌద్రాన్ని ప్రతిబింబిస్తుంది కావున ఆమెను శాంతపరచడానికై ఈ మహిళలు ఆలయమును సమీపించు సమయములో వారి పాదాలపై మిగిలిన భక్తులు నీళ్ళను కుమ్మరిస్తారు.తమ భక్తికి చిహ్నంగా ప్రతి భక్తబృందమూ ఒక తొట్టెలను (కాగితమూ, కర్రలతో కూర్చబడిన చిన్న రంగుల పరికరము) సమర్పించడం ఆచారంగా వస్తూ ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో IVF youth అధ్యక్షుడు కట్ట రవి కుమార్ , ప్రధాన కార్యదర్శి నరేష్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

## - కొత్త రవి గుప్త



**ఎల్బీనగర్ 4, ఆగస్ట్ (చైతన్య గళం):**
తెలుగు విశ్వవిద్యాలయానికి పేరును కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు కొత్త రవి గుప్త ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్టాల ఏర్పాటు కోసం ప్రధానంగా తెలుగు మాట్లాడేవ్ వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ దీక్ష చేసి ఆత్మబలిదానాం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు తనను గౌరవించే ఆలోచన కూడా మంచిదేతనకు గౌరవం ఇవ్వాల్సి వచ్చినప్పుడు ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమం సమయంలో ఆర్యవైశ్యులు కూడా చాలామంది పాల్గొన్నారు .తెలంగాణ ఉద్యమం మీద మాకు గౌరవం ఉండేప్పటికీ మేము ఆర్యవైశ్యుల పక్షాన ప్రభుత్వానికి ఒక విన్నపం సురవరం ప్రతాపరెడ్డి పేరును ఒక యూనివర్సిటీకి పెట్టాలి అని అనుకుంటే నిజాంబాద్ జిల్లాలో ఉన్నటువంటి తెలంగాణ యూనివర్సిటీ కి సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ యూనివర్సిటీ అని పేరు పెట్టవలసిందిగా మేము సూచిస్తూ పొట్టి శ్రీరాములు గౌరవించాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొత్త రవి గుప్త కోరారు.

# ఏసీపి కార్యాలయం మంజూరు గూర్చి ఎంపీ మల్లు రవికి వినతి



**ఆమనగల్లు 4, ఆగస్ట్ (చైతన్య గళం):**
నాలుగు మండలాల ముఖ్య కూడలి అయిన పూర్వపు సమితి కేంద్రమైన ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానిక పార్లమెంట్ సభ్యుడు మల్లు రవిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,మాజీ గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య కోరారు. హైదరాబాదులో ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు.వినతి పత్రంలో శాంతి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏసీబీ కార్యాలయాన్ని ఆమనగల్లు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు మరింత సౌకర్య విధంగా ఉంటుందని కోరారు.ఆమనగల్ కేంద్రానికి అందుబాటులో మాడ్గుల, కడ్తాల్, ఆమనగల్ సర్కిల్ ఆఫీసులో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.స్పందించిన పార్లమెంట్ సభ్యులు మల్లురవి గారు సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యాలయం ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వస్పుల జంగయ్యతో పాటు మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ,కాంగ్రెస్ నాయకులు పాలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం

## -రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల చారిటబుల్ద ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.



**కల్వకుర్తి4, ఆగస్ట్ (చైతన్య గళం):**
కల్వకుర్తి పట్టణంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, భారత జాగృతి జిల్లా నాయకుడు దారమోని గణేష్ జన్మదినం సందర్భంగ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు లయన్స్ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదానం శిబిరంలో 51 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరం సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్వయంగా 85 వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆమనగల్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, కల్వకుర్తి లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బిఆర్ఎస్వి నాయకులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు, ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సబబు కాదు

## -ఆకుల రమాకాంత్

**హైదరాబాద్ ఆగస్టు 3 (చైతన్య గళం):**
అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పిన విధంగా, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం ఎంత మాత్రం సబబు కాదు అని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకుల రమాకాంత్ గుప్త అన్నారు.సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు చేసిన సేవలు చిరస్మరణీయమే, కానీ పొట్టి శ్రీరాములు గారి పేరు తొలగించి వారి పేరు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదు అని ప్రభుత్వం నూతనంగా నిర్మించ తలపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి సురవరం సుధాకర్ రెడ్డి పేరును పెట్టాలని ఆయన సూచించారు.

# ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



**అచ్చంపేట ఆగస్టు 4 (చైతన్య గళం):**
స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు..విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బాండ్ లను చేతులకు కట్టుకొని సంబరాలు, ఆనందోత్సవాలలో ఒకరు కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్-శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఫరూక్ నగర్ 4, (చైతన్య గళం):**
రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండల, 150 సంవత్సరాల చరిత్ర గల మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987-1988 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 36 ఏళ్ల తరువాత 80 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకున్నారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషించారు. పాత స్నేహితులు ఎక్కడో ఒకచోట కలిస్తే ఆ సంతోషం ఎంతో మధురమైనది. అలాంటిది ఎప్పుడో చదువుకుని చాలా ఏళ్ల తర్వాత కలిస్తే ఆ సంతోషానికి అవధులు ఉండవు. విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరు కనుకనే పూర్వ విద్యార్థులందరూ ఉన్నత పదవుల్లో ఉన్నారని కొనియాడారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. తమ ఆశీస్సులతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని అధ్యాపకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుల బృందం మదన్మోహన్ రెడ్డి, జగపతిరావు, పుల్లయ్య, లక్ష్మారెడ్డి, శివ నాగయ్య, వీరభద్రప్ప,రాములు పూర్వ విద్యార్థులు మల్లేష్, బాల్ రాజ్, నరసింహులు, పుల్లయ్య, జామెల్, రవీందర్ రెడ్డి, రహమూద్, రామస్వామి, వేంకటయ్య, బాబయ్య, శ్రీనుఫని కుమార్ పూర్వ మహిళలు విద్యార్థులు శ్రీలత, శోభ, లక్ష్మి,అలివేలు, అరుణ్, విజయ్ పూర్వ విద్యార్థులందరూ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వాసవి మిత్రమండలి ఆర్థిక సహాయం అందజేత



**మేడ్చల్ 4, ఆగస్ట్ ((చైతన్య గళం):**
వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసిఐఎల్ X రోడ్ వద్ద అమావాస్య సందర్భంగా వాసవి కన్యా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మరియు కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కు ఈనెల ఫించన్ వెయ్యి రూపాయలు అందజేశారు. మరియు స్నేహితులు దినోత్సవం సందర్భంగా స్నేహితుల సమక్షంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. నాచారం కు చెందిన పేద ఆర్యవైశ్యుడు కొండా మహేష్ గుప్త కు వాసవి మిత్ర మండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ కొరకై ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ



**హస్తినాపురం 4, ఆగస్ట్ (చైతన్య గళం):**
అమావాస్య సందర్భంగా హస్తినాపురం ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో సంతోష్ మాత దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో అన్నప్రసాధ వితనరణ కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు నీలా మధుసూదన్ గుప్త, ప్రధాన కార్యదర్శి బీజాల వేణు గుప్త, మహిళా విభాగం సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో భట్టి



**బడంగ్ పేట 4, ఆగస్ట్ (చైతన్య గళం):**
బడంగ్ పేట మునిసిపాలిటీ పరిధిలోని కుర్మల్ గూడలోని బంగారు మైసమ్మ ఆలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క .హాజరై అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న ఉప ముఖ్యమంత్రి.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు

## స్నేహం కంటే విలువైన సంపద లేదు స్నేహం వ్యక్తిగత సంపద

- గంగవరం రామకృష్ణారెడ్డి

-శత్రువు స్నేహంగా మారడానికి అవకాశాలు ఇవ్వండి స్నేహితుడికి శత్రువుగా మారే అవకాశం ఇవ్వకండి



**వనపర్తి ఆగస్టు 4 (చైతన్య గళం):**

స్నేహం అనే పదం చాలా చిన్నదికానీ దానిఅర్థం ఒకగొప్ప భావోద్వేగంగా ఉంటుంది. స్నేహానికి జాతి, మతము, కులము మరియు లింగ బేధాలతో సంబంధం లేకుండా ఉంటుంది. స్నేహం అనేది అల్లర్లు చేయడానికి, బాధలు, సుఖాలు, సంతోషాలు, నవ్వులు పంచుకోవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. స్నేహం అనేది ఒక నమ్మకం, ఒక గర్వం, ఒక యాజమైసి వంటి వాటిని ఎప్పుడూ ప్రదర్శిస్తుంది. విజయాలల అపజయాలలో కాని తల్లిదండ్రుల తర్వాత తోడుగా ఉండేది ఒక స్నేహం మాత్రమేనని చెప్పవచ్చు . జీవితగమనంలో స్నేహం అనేది విద్యార్థిగానొ, ఉద్యోగిగానొ, పని ప్రదేశం లోను, సంఘజీవన గమనంలోను ఎన్నో పరిచయాలలో కొన్ని మాత్రమే స్నేహంగా మారుతాయి,వాటిని స్థిరంగా ఉంచుకోవడానికి మానవుడు సంఘజీవి కాబట్టి వారి వారి భావాలను వ్యక్తపరచుకోవడానికి ఆగస్టు మొదటి ఆదివారం లేదా ఆగస్టు 4వ తారీకున స్నేహితులు సంబరాలు జరుపుకోవడమే స్నేహితుల దినోత జ్ఞానాన్ని దొంగిలించలేము వాసనలను బంధించలేము సూర్యకాంతిని ఆపలేము స్నేహ జ్ఞాపకాలను మరువలేము.

## నాగర్ కర్నూల్ జిల్లా హైదరాబాద్ శ్రీశైలం ఘాట్ రోడ్డుపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.



**అచ్చంపేట ఆగస్టు 4 (చైతన్య గళం):**
కారు చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు ఈగలపెంట ఎస్సై వీరమల్లు మీడియాకు తెలిపారు ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు లోని బొల్లారం ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు ఒక కారులో శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఘాట్ రోడ్డుపై వటువర్లపల్లి దోమలపెంట గ్రామాల మధ్య కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులు బాగా మద్యం సేవించారని తద్వారా ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని ఎస్సై వివరించారు. ఆదివారం ఉదయం ఇద్దరి మృతదేహాలు ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని మరొక్కరిని తరలించాల్సి ఉందని గాయపడ్డ మరో వ్యక్తిని శ్రీశైలం సున్నిపెంట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.శ్రీశైలం దైవ దర్శనం కోసం హైదరాబాదు లోని బొల్లారం ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బయలుదేరిన వారు మార్గమధ్యంలో రాత్రి మద్యం సేవించి వెళుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది తాగి వాహనం నడపడం ద్వారానే అప్పటివరకు ప్రాణాలతో ఉన్న స్నేహితులు తాగి వాహనం నడపడం ద్వారానే నలుగురిలో ముగ్గురు మృతి చెందిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది.ఈ సమయంలో శ్రీశైలం వెళ్లకపోతే మంచిది. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద భారీ ట్రాఫిక్ జాం.. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన ఉన్న నాగార్జునసాగర్కు నీటిని వదులుతున్న నేపథ్యంలో సహజసిద్ధమైన ప్రకృతి అందాలను తిలకించేందుకు వేలాది వాహనాలు శ్రీశైలం వెళుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు రోజుల నుండి హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు పలుచోట్ల వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఘాట్ రోడ్డుపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే యాత్రికులు భక్తులు పర్యాటక ప్రేమికులు ప్రస్తుత సమయంలో శ్రీశైలం వెళ్లకపోతే చాలా మంచిదని పోలీసులు అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు వచ్చినా కూడా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడం ప్రమాదాలు 10 కిలోమీటర్లు పది గంటల సమయం పాటు నిరీక్షణ చేయాల్సి వస్తుందని కావున ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

## కారు అద్దాలను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు

**నిజామాబాద్,ఆగస్టు 4 (చైతన్య గళం):**
సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన మామిడి లింబాద్రి, పిట్ల సాయి కుమార్ లకు చెందిన వేరు వేరు వాహనాల (కార్లు)అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టినట్లు సిరికొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఇంచార్జ్ ఎస్సై బాల్ సింగ్ తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయండి

**వెల్దండ ఆగస్టు 4 (చైతన్య గళం):**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయండి.జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలానికి చెందిన ముఖ్య నాయకులు గువ్వల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజ్ రానున్న రా స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి కలిసికట్టుగా పనిచేసే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని స్థానిక నేతలకు సూచించారు. గువ్వల బాలరాజును కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి తగుళ్ల కొండల్ యాదవ్ జోగు రవికుమార్ తదితరులు ఉన్నారు. బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలానికి చెందిన ముఖ్య నాయకులు గువ్వల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజ్ రానున్న రా స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి కలిసికట్టుగా పనిచేసే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని స్థానిక నేతలకు సూచించారు. గువ్వల బాలరాజును కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి తగుళ్ల కొండల్ యాదవ్ జోగు రవికుమార్ తదితరులు ఉన్నారు. గెలుపుకు కృషి చేయండి .జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలానికి చెందిన ముఖ్య నాయకులు గువ్వల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజ్ రానున్న రా స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి కలిసికట్టుగా పనిచేసే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని స్థానిక నేతలకు సూచించారు. గువ్వల బాలరాజును కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి తగుళ్ల కొండల్ యాదవ్ జోగు రవికుమార్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి

-వాటిని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం

-క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తాం

-ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించింది

-పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**దేవరకద్ర ఆగస్టు 4 (చైతన్య గళం):**
టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో.. పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు.తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు,ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు.ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు.ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘా రెడ్డి, అనిరుధ్ రెడ్డి, సిడబ్ల్యుసి మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలకు అస్వస్థత

-కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

-విద్యార్థినిలను పరామర్శించిన మంత్రి జూపల్లి

-మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశం

-జరిగిన ఘటనపై మంత్రి సీరియస్.

-సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని విచారణకు మంత్రి ఆదేశం




**కొల్లాపూర్ ఆగస్టు 4 (చైతన్య గళం):**
నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి మండల సమీపంలోని కస్తూర్బా పాఠశాలలోని 25మంది విద్యార్థినిలు ఆదివారం సాయంత్రం కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కొల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థినిలను తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు.మనో ధైర్యం చెప్పారు. వారితో మంత్రి మాట్లాడారు.కల్తీ ఫుడ్ వలన అస్వస్థతకు గురైనట్లు విద్యార్థినిలు చెప్పారు. మంత్రి సిరియస్ అయ్యారు.జరిగిన ఘటనపై ఆరాధీశారు. ముందుగా విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. సంబంధిత పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల భోజన,బోధన,ఆరోగ్యం పట్ల మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జరిగిన ఘటనపై ఉన్నత అధికారులకు విచారణకు ఆదేశించారు...